గ్రహస్థితి: మిథునంలో సూర్య, బుధ, గురు, శుక్రులు; కర్కాటకంలో శుక్రుడు; తులలో శని; ధనుస్సులో కుజ, రాహువులు; మకరంలో కేతువు; వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో.

బంగారం ధర 29, 30 తేదీలలో తగ్గి 1-వ తేదీ తర్వాత పెరుగుతుంది

వెండి నెనగబప్పు, నూనె ధరలు 1, 2, 3 తేదీలలో పెరుగుతవి.

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. చేతిలోకి అవసరమైనంత డబ్బురాదు. త్రిప్పట. ప్రయాణాలు ఎక్కువ. పెద్ద ఆశలకు అవకాశమిచ్చిన ప్రయత్నాలలో చివరకు ఫలితం సంతృప్తికరంగా పొందదు. అనారోగ్యం చేసే సూచన లున్నవి. వ్యవహార విషయాలలో పైకి ప్రోత్సాహకరంగానే కనబడుతుంది, కాని, విజయం లభించడం కష్టం. వృత్తి వ్యాపారాలలో వారం రెండవభాగంలో కొంతవరకు తృప్తికరమైన మార్పులు వస్తవి. దూరమందున్న ఆప్తుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. పిల్లల ఆరోగ్యం విషయమై ఎక్కువ జాగ్రత్త దూపాలి. 28, 29 తేదీలలో బంధువుల రాకపోకలు; శుభప్రసంగాలు; కుటుంబంలో ఆనందం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]

కుటుంబపు చిక్కులు ఎక్కువవుతవి, మనశ్శాంతి వుండదు. ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బు రాకపోవడం వల్లను, ఈ వారం బాగుగున డబ్బుశేషము ఎప్పటివలె వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో వృత్తికి అవకాశాలు కనబడుతున్నా, యితర ఇబ్బందుల మూలకంగా ఆ అవకాశాలను తగినంతగా ఉపయోగించుకోలేకపోతారు మీ ఆరోగ్యం విషయంలో మీరు ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. స్థిరాస్తివల్ల, పశువులవల్ల చిక్కులు, నష్టాలు వస్తవి. కోర్టు వ్యవహారాలలో అనుకూలసూచనలు కనబడుతవి. సాహసకార్యాలకు అనుకూలసమయంకాదు. 1, 2, 3 తేదీలలో ప్రయాణాలు; పెద్దఖర్చులు; వృత్తిలో లాభసూచనలు.

మిథునం: [మృగశిర, 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3. పా.]

ఉద్యోగ, వ్యాపారాలలో ఈ సమయంలో లాభకరమైన మార్పులు వస్తవి. ఆదాయం, గౌరవం పెరుగుతవి ఈ సందర్భంలో కొంత శ్రమ కూడా కలుగుతుంది అయినా, జీవితంలో ముఖ్యమైన మంచి మార్పువచ్చే సమయమిది. మీ ఊహలకు విలువ హెచ్చుతుంది. బోదా డబ్బు రాకపోవడం వల్లను, ఈ వారం బాగుగున డబ్బుశేషము ఎప్పటివలె వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో వృత్తికి అవకాశాలు కనబడుతున్నా, యితర ఇబ్బందుల మూలకంగా ఆ అవకాశాలను తగినంతగా ఉపయోగించుకోలేకపోతారు మీ ఆరోగ్యం విషయంలో మీరు ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. స్థిరాస్తివల్ల, పశువులవల్ల చిక్కులు, నష్టాలు వస్తవి. కోర్టు వ్యవహారాలలో అనుకూలసూచనలు కనబడుతవి. సాహసకార్యాలకు అనుకూలసమయంకాదు. 1, 2, 3 తేదీలలో ప్రయాణాలు; పెద్దఖర్చులు; వృత్తిలో లాభసూచనలు.

కర్కాటకం: [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

ఈ సమయంలో మీ జీవితాభివృద్ధిని గురించి, మీరు ఏ ప్రయత్నం తలపెట్టినా, ఏటికి ఎదురీదవలసి వస్తుంది. ప్రతి చిన్న విషయానికి శ్రమపడుతూ ఎన్నో చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. ఈ సమయంలో ఎంత ఓర్పు చూపితే, అంత మంచిది. ఒక ఆప్తుడు ఈ ప్రతికూల సమయంలో కొంతవరకు సహాయం చేయగలుగుతారు. కుటుంబంలోని ప్రతికూల వాతావరణం ప్రతి అడుగునా మిమ్ములను ఒకసారి వెనకకులాగుతూ వుంటుంది. అందువల్ల, సహనంతో ఈ చిక్కును ప్రక్కకు తొలగించుకొనడానికి ప్రయత్నించాలి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. 28, 29 తేదీలలో గౌరవం; శుభకార్యాలు; విందులు.



సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారం కూడా వృత్తి, ఉద్యోగాలలో చిక్కుగా వుంటుంది, చేతిలో వున్నదానిని జారవిడుచుకొని కొత్త దానికై ప్రయత్నించవలసి వస్తుంది. త్రిప్పట ఎక్కువ. లోగడ ఇతరుల వద్ద చిక్కుకొని వున్న డబ్బు పోతుందనే భయానికి అవకాశాలు లేకపోయినా, సులభంగా చేతికిరాదు. పుణ్యక్షేత్ర ప్రయాణాలు నెరవేరుతవి అధికారుల చేతిలోని వ్యవహారాలలో అనుకూల వార్తలు తెలుస్తవి పిల్లల శుభకార్య ప్రయత్నాలు అనుకూలమవుతవి, వారి చదువులభివృద్ధికై మంచిదారులు ఏర్పడుతవి మీకు సాంఘికంగా, గౌరవ వృద్ధి వుంటుంది. పుణ్యగోష్ఠి, ప్రసంగాలలో కాలక్షేపం అవుతుంది. 29, 30, 1 తేదీలలోడబ్బు రాబడి; అధికారుల అనుకూలత.



కన్య: [ఉత్తర 2, 3, 4 పా హస్త, చిత్త, 1, 2 పా.]

అశాంతి వాతావరణం మధ్య అనేక పెద్ద బాధ్యతగల పనులను నిర్వహించుతారు. కొద్ది రాబడిని పెట్టుకొని అంతులేని ఖర్చులను సర్దుబాటు చేసుకొనవలసి వస్తుంది. మిత్రులతో, బంధువులతో విరోధాలు యింకా కొంతకాలంపాటు సాగుతవి. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు నెరవేరవు. అప్పులు తేవడం, తీర్చడం సందర్భాలలో వ్యవహారాలు ఏర్పడుతవి. కుటుంబంలోని దగ్గర ఆప్తుల ఆనారోగ్యాలు కూడా ఈ వారం కొంత చికాకుకలిగిస్తవి వారం మొదటి సగంలో పుణ్యకార్యాలు నెరవేరుస్తారు. వృత్తిలో గౌరవాభివృద్ధిగాని, ఆదాయం పెరగదు. 27, 28, 29 తేదీలలో శుభవార్తలు; మనశ్శాంతి



తులా: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ధైర్యంతో, వివేకంతో మీరు చేసే ప్రయత్నాలకు, యీ సమయంలో వున్న గ్రహబలం బాగా సహాయపడుతుంది. వృత్తి, వ్యాపారాలలో గ్రహబలం అధికంగా వుండవచ్చు, కాని, గౌరవం, డబ్బు పెరుగుతవి. మీ శ్రమ పది మందికి మెప్పులను పొందుతుంది. అకస్మాత్తుగా డబ్బు చేతిలోకి వస్తుంది. వెంటనే శుభ, పుణ్యకార్యాల పేరులో ఖర్చుఅయిపోతుంది. యంత్రాలలు, సంఘ వ్యాపారాలు ప్రారంభించగలుగుతారు. అధికారుల అనుకూలత కలుగుతుంది. దూర ప్రయాణాలలో కార్యసఫలత లభిస్తుంది. అలంకార వాహనాదికాలు వృద్ధిచేసుకొనగలరు. 28, 29, 30 తేదీలలో త్రిప్పట. ఆకాల భోజనం, ప్రయత్నాలకు ప్రతికూలత

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]

గత వారంకన్నా యీ వారం కుటుంబ విషయాలలో యింకా యెక్కువ అశాంతిగా వుంటుంది. ఆరోగ్యం, ఖర్చులు, అసంతృప్తి పెరుగుతవి. ఈ కారణంవల్ల అనేక సందర్భాలలో ప్రతికూలమైన పనులు, విరక్తి యెక్కువ అవుతవి కాని, యీ నాటి యీ చిక్కులు యింతకాలం వుండబోవు బహుశా వచ్చే వారంలోనే. కొత్త వెలుగు కనబడుతుంది డబ్బు రాబడి వారం చివర రోజులలో కొంత పెరుగుతుంది. డబ్బు బయపుగల యే పనులు యీ వారం పైనపెట్టుకోవద్దు. వ్యవహార సంబంధంలో చేసే దూర ప్రయాణం అనుకూలంగానే కనబడుతుంది శుభకార్య ప్రయత్నాల విషయంలో తొందరపడవద్దు 29, 30, 1 లో చికాకు కలిగించే వ్యవహారాలు; త్రిప్పట; డబ్బు యిబ్బంది.



ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1వ పా.]

ఈ వారం డబ్బు చిక్కు యెక్కువ అవుతుంది. అకస్మాత్తుగా అనేక విధాల కొత్త ఖర్చులు వచ్చి పడుతవి రాబడి తగ్గుతుంది. అందువల్ల యీ వారమంతా జాగ్రత్తగా గడపవలసి వుంటుంది. ముఖ్యంగా ఆరోగ్యం విషయమై యెక్కువ హుషారుగా వుండాలి తీవ్ర శక్తి తగ్గడం, శ్లేష ప్రకోపం యెక్కువ కావడం జరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొత్త ప్రోత్సాహం కనబడుతున్నా, ఫలితం రొందరగా చేతికి రాదు అనేకమంది కలిసిచేసే గణవ్యాపారం వంటి మార్గాలలో కొంత ప్రయోజనం వుంటుంది స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు పూర్తి కావు. 29, 30 తేదీలలో తగాదాలు; ప్రయాణాలు.



మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గడచిన వారంకన్నా కొంత బాగుంటుంది ముఖ్యకంటవలె వున్న కొన్ని చిక్కులలో నుంచి బయట పడతారు; అయితే, డబ్బు ఇబ్బంది, ఇంకా కొద్దిరోజుల పాటు వుంటుంది; ఖర్చుల విషయంలో హుషారుగా వుండడం అవసరం. అధికారులలో ఏర్పడిన వివాదాలు ఇబ్బంది లేకుండా వుండేటట్లు పరిష్కారానికి వస్తవి స్థిరాస్తి సంబంధమైన పేచీ వ్యవహారాలలో కొద్దిగా ధనవ్యయం సంభవించినా, వ్యవహారాలు తెగిపోతవి. మీకు అపకారం తలపెడుతూ వున్న బంధువులు. ఇప్పుడు మీతో అనుకూలంగా తిరుగుతారు; హుషారుగా వుండండి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. 1, 2, 3 తేదీలలో లాభకరమైన ప్రయాణాలు; నూతన మిత్రలాభం.



కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూ. భా. 1, 2, 3 వ పా.]

ఈ వారం పొడుగునా దేహ ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుండాలి. వృత్తి, ఉద్యోగాలలో ప్రోత్సాహకరమైనమార్పులు వస్తవి. హోదా, ఆదాయాలు పెరుగుతవి. ఇతరుల చేతి నుంచి రావలసిన ఆస్తి మొదలైన వాటి సంబంధంలో యేర్పడిన వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. కాని, ఫలితం చేతిలోకి రావడానికి ఆలస్యంజరుగుతుంది పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా దూర ప్రయాణాలు సాగుతవి, ఈ వారంలో డబ్బు గత వారంలో కన్నా నెక్కువగా ఖర్చు అవుతుంది. పిల్లల శుభకార్యాల విషయంలో ఆలస్యం; జరుగుతుంది 28, 29 తేదీలలో దేహపీడ దుబారా ఖర్చులు.



మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

ఒక దరిని వృత్తి, వుద్యోగాలలో హోదా, ఆదాయాలు పెరిగి, స్థిమితం, తృప్తి కనబడుతూ వుంటవి; మరొకదరిని, యీ మేలుకు భంగం కలిగించడానికి యత్నించి, చేతగాక కొందరు చికాకు పడుతూవుంటారు. సంఘంలో గౌరవ మర్యాదలు, పలుకుబడి పెరుగుతూ వుంటవి. కొన్ని కుటుంబపు చిక్కులు మనశ్శాంతికి భంగం కలిగిస్తూవుంటవి. వారం రెండవభాగంలో అకస్మాత్తుగా దూర ప్రయాణాలు సాగింపవలసివస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలద్వారా లాభదాయకంగా వుంటుంది అకస్మాత్తుగా పెద్ద లాభాలను కలిగించే గ్రహబలం యీవారం వుంది, 1, 2, 3 తేదీలలో డబ్బు రాబడి; సుఖభోగాలకై పెద్ద ఖర్చులు; ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి

147 మింట్ స్ట్రీట్, మద్రాస్ 1.



ఖనిజసంపద పరిశోధన, సాధన సమస్యల పరిశీలనకై ఇటీవల శ్రీనగర్‌లో డిప్యూటీ మంత్రి శ్రీ మాళవీయ అధ్యక్షతన వివిధ రాష్ట్రీ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం జరిగింది

పరాకాష్ఠ ★★

రచన "శార్వరి"

రోజూ సాయంకాలం నలుగురు రచయితలు సమావేశం అవుతుంటారు. అదీ ఆ పార్కులో ఆ మూల. అది పార్కు అనే విషయం అందరికీ తెలుసు కాని ఆ మూల రోజూ జరిగే రచయితల సమావేశాన్ని గురించి ఎవరికీ ఏ విధంగానూ తెలిసివుండదు కనీసం అది పూహ కందని విషయం కొందరికోణాల్లోంచి. వాళ్ళు రోజూ అక్కడ చర్చించుకునే విషయాలు ఏ బి. బి. సి నుంచి ప్రపంచం కాతగ్గవిగానో వుంటాయి. విశ్వసాహిత్యాన్ని గురించి, అంతర్జాతీయ రాజకీయాలను గురించి వాడు తర్కించుకుంటారు. పుష్కిన్, ఇలియట్ కవులు, జాయస్, సార్త్రే రచయితలు, రస్కిన్, నార్డ్రే తత్వ వేత్తలు వారి చివరి విషయాలు. వారి తర్కానికి అంతువుండదు. నిజంగా కొన్ని ఉన్నింపాలే వ్రాయవచ్చు వారిని గురించి, వారి సమస్యలను గురించి

ఆ రోజు ఆరు గంటలైనా ఎవరూ రాలేదు. నేను మినహా. ఆ స్థమయం పరికొద్ది నిమిషాల్లో కాకపోలేదు. రేడియో అంతకుముందే పాడటం ప్రారంభించింది. 'జనగణమన'లో ప్రారంభించిన రేడియో వినుగెత్తిస్తోంది. ఆ మూల ఒక్కణ్ణే కూర్చుని ఆలోచించుకుంటున్నాను, మిగతా మిత్రులు ఎందుకు రాలేదా అని. నాకు కొద్ది దూరంలో కూర్చున్న పెద్ద మనిషి నాపేపు ఆసేవిగా చూడటం నేను గమనించకపోలేదు. అభిమానంతో కాకపోయినా, ఏమైనా అనుకొని పోతాడేమోనని అతని కళ్ళలోకి చూడటం తప్పించాను. అంతమాత్రానికి నన్ను వొదలదల్చుకోని వాడిలా నాదగ్గరగావచ్చి. "ఇవ్వాళ వొక్కరే వచ్చారే" అన్నాడు. నేను రోజూ బాలామందితో కలిసి రావటం అయనకు తెలుసన్నమాట. అయినా, బాలామంది యెక్కడ? మొత్తం ఎటు లెక్కించినా నలుగురకు మించదు, మా సంఖ్య. అంతకన్న ఎక్కువ కావటం మేం సహించలేం. కొత్త రచయిత ఎవరైనా మావేపు రావడానికి శంకించేవాడు. రచయితలలో సహజంగా వుండే ద్వేషం, అసూయ అందుకు కారణం కావచ్చు.

ఆ పెద్దమనిషి ప్రక్కనే తిష్ఠవేశాడు. ఎలా కాదనడం? మాట్లాడకపోయినా కనీసం యిష్టమైనా చూపించాలి. ఆయన నాలోకి చూస్తుంటే జేజారెత్తిపోతోంది. ఏదో భయం కలుగుతోంది. ఆ పెద్దమనిషి చూపుల్లోని శక్తి అలాంటిది. "మీ ప్రసిద్ధ్యరా ఈపూట" అడిగాడు. ఏం చెప్పేది వస్తారో, రారో....ఎవరికి తెలుసు. నాకు తెలిస్తే యిక్కడెందుకుండేవాణ్ణి. అందుకనే గౌరవంగా "తెలీదండీ" అన్నాను.

"పాపం! వొంటరిగా వుండాలి గాపును ఈ పూట" అన్నాడు నా జీవితం యావత్తు ఒంటరిగా బ్రతుకుతూండటం పనిగట్టినట్లు అన్నాడు. అయినా నన్ను పాపం తలుస్తూనేమిటి చెప్మా! మిగతావాళ్ళు లేకుండే నేను బ్రతకలేననుకున్నాడో యేమో! నా తేమీ తోచలేదనుకున్నాడో నా కర్థంగాలి.....

"పరవాలేదు. ఎవరో ఒకరు తోడున్నారుగా....ఈ పేళకి కాలక్షేపం జరుగుతుంది" అన్నాను. నిజానికి ఆ పెద్దమనిషితో కాలక్షేపం చేయటం నాకు సరరామా యిష్టం లేదు. అయినా సభ్యత అనేది ఏడ్చింది కనుక ప్రపంచంలో అలా అనక తప్పలేదు ఆ మాట కేవలం సుఖప్రీతికోసం అన్నానని ఆయనగారు తెలుసుకుంటే ఎంత బావుణ్ణు. ఆయన తోడు నాకు ఉపకరించింది- అని చెప్పినందుకు కృతజ్ఞతగా చిరునవ్వునవ్వాడు, 'పాపం! పెద్ద మనిషి' అనుకున్నాడు.

"ఇంతకీ మీరేం చేస్తుంటారో చెప్పారు గాదు" అన్నాడు దీనంగా.

"చదువుకుంటున్నాను" అన్నాను. నేనూ రచయితను అని ఆ అవయోజకుని ముందు చెప్పుకోవటం యిష్టంలేక.

"చదువుకు నేవాళ్ళంటే నాకుచాలాయిష్టం." ఆయన చెప్పటం సాగించాడు. "చదువుకున్నవారిలో సంస్కారం, సభ్యతచాలఉన్నతస్థాయిలో వుంటుంది. మీరు కాలేజీలో నడుస్తుంటాను చదవటం. చూచాయా! నాకూ కాలేజీలో చదవాలని చాలా కుతూహలంగా వుండేది. కానీ లాభం లేకపోయింది చాలా కాలంవరకు ప్రయత్నించాను. లాభం? కాలేజీలో చదవలేకపోయాను. కాలేజీ జీవితం ఎలాంటిదో అనుభవించ లేకపోయాను. కారణం ఏమిటంటారు? దరిద్రం. నేను ఒక ధనవంతుడికి కొడుకుగా పుట్టివున్నట్లయితే తప్పక చదివేవాణ్ణి. నేనూ మీ లాగా ఆనందంగా బ్రతికేవాణ్ణి. ఈ దరిద్రం దిగుబడి, విచారం వుంచేసినగావు" కన్నీరుపెట్టాయి

ఆ పెద్దమనిషి మాటల్ని బట్టి కొంత వరకు అతనూ చదువుకున్నవాడనే నమ్మకం అతనిలో వుంది. అయితే, ఎందు కంత నిరుత్సాహంగా మాట్లాడుతున్నాడో అర్థంగాలేదు. ప్రపంచంలో ఎంతమంది కాలేజీలో చదివారు కనక! కానంతమాత్రాన బ్రతికే అధ్వాన్నమయినట్లు మాట్లాడడం ఏం సమంజసం!

మళ్ళీ ప్రారంభించాడు; "దరిద్రం అన్నాను చూచాయా! దాల భయంకరమైంది, బలవత్తరమైందికూడా. ప్రపంచంలో అందరూ ధనవంతులే వుండరు. ఆ మాట కాదనను. కాని దరిద్రం అనుభవించడం మహా కష్టం. ముష్టెత్తడం కన్న దరిద్రంతో బాధపడ మంచిదంటారు దరిద్రుడికి లోకంలో కొంతైనా గౌరవం వుంటుంది అతన్ని వేలెత్తి చూపేవారుండరు కానిముష్టివాణ్ణి అందరూ ఆడిపోసుకుంటారు పరిహసిస్తారు. అందరికీ అతను లోకువే దరిద్రం చాల విలాలమయింది. అందులో ముష్టెత్తుకు బ్రతకటం ఒక సాధనం. అదీ కొంతకాలం ప్రజల్ని కాపాడడం కోసం- అంటే "రణరంగానికి, దారిద్రానికీ అట్టే తేడా లేదు- అంటాడు డాస్టోవ్‌స్కీ. ఆ మాటలు నాకు బాగా నచ్చినయ్. అవే నా జీవిత గమనానికి చూపుడు త్రోవలు" అన్నాడా పెద్ద మనిషి.

"డాస్టోవ్‌స్కీ!" అన్నాను ఆనుమానంగా.

"అవును. ఆయన్ని గురించి మీరు వినే వుంటారు. నవలలు చదవలేదా? అయ్యో! అయినా ఆ నవలలు మీకు పాఠం చెప్పరు కామాలు! చాలా గొప్ప రచయిత. అసలు రష్యన్ రచయితలంటే నాకుఇష్టం. ముఖ్యంగా గోర్కీ, డాస్టోవ్‌స్కీ అంటే ప్రాణం జీవితపు లోతులకు వెళ్ళి, మనల్ని తమతో లాక్కెడతారు మీరు చదువలేదా యింతవరకూ? పోనీ చదవండి యికనన్నా. దరిద్రం ఎన్నిపనులు చేయిస్తుందో తెలుస్తుంది" అన్నాడు గొప్ప జీనియస్ ధోరణిలో.

నాకు ఆనుమానం వేసింది. పెద్దమనిషి మొత్తానికి అసాధ్యుడేనని అతన్ని చూస్తుంటే గోర్కీ పుస్తకాలు ఆకృతి రూపంలో వొచ్చాయా అనిపించింది. అంత చీకాగ్గా, మూర్తివంతంగా వున్నాడు. ఆయన ముందు నేనూ ఒక రచయితనే నని చెప్పుకోకపోవడం మంచిదైంది. లేకుంటే యిప్పుడు సిగ్గుపడాల్సి వచ్చేది.

ఆయన తిరిగి ప్రారంభించాడు. ఆయనలో నాకు ఉత్సాహం ఎక్కువైంది. ఆయన మాటలు యింకా యింకా వినబుద్ధి అవుతోంది పసిపిల్లాడిలా కళ్ళు వప్పగించి వినడం సాగించాను. ఆయన కూడా అమాయకుడికి చెప్పినట్టు చెప్పుకు పోతున్నాడు.

"నన్ను లోగడ మీరు ఎరగ రనుకుంటాను అయినా ఎలా తెలుస్తుంది లెండి. ఏదో గుమస్తాగా బ్రతికిన నేను. మీ రా చదువుకుంటున్నవారు అందులోనూ కాలేజీ చదువు అయితే యిప్పుడు నన్ను మీకు గుమస్తాగా పరిచయం చేసుకోవడం సిగ్గవుతోంది. ప్రస్తుతంలో నేను ఏమీ కాను. నాకు ఉద్యోగమా లేదు. నికరమైన బ్రతుకా లేదు. అన్నిటికీ అడమడ్డాయి కూచున్నాను. రోజూ చూస్తూనే వుంటాడు నన్ను యిక్కడ. ఏ పని పాటా లేకుండా పొద్దు పోయిందాకా కూచోటం.

"గతం ఎప్పుడూ గొప్పగా, ఉజ్వలంగా వున్నట్లు రాస్తారు కవులు ఎప్పుడూ జీవితంలోని తొలి దినాలు ఆనందంగా గడుస్తాయి. రచయితలైన, మనుష్యులకు. అయితే నిజమైన ఆనందం, సుఖం యదార్థ జీవితంలో ఆ పుంటవు. నన్ను గురించి వానినా అలాగే వ్రాస్తా రనుకుంటాను. కాని నేను వొప్పుకోను. అడుగడుగునా కష్టాలు అనుభవించిన నేను సుఖపడ్డానని వ్రాస్తే ఎలా సహిస్తాను. బొత్తిగా సహించలేని తత్వం నాది. నా మొదటి భార్య బ్రతికిన రోజుల్లోనే సుఖం లేదు!

"చూచారా! అనవసరంగా మిమ్మల్ని శ్రమ పెడుతున్నాను. నా భార్య సంగతి జ్ఞాపకం వొచ్చింది. ఎందుకు రావాలి చెప్పండి. ఆమె ధర్మదేవత. బ్రతికున్న రోజుల్లో అలా అనుకునేవాణ్ణి కాదు. చచ్చిన తర్వాత ఇప్పుడనుకుంటున్నాను ఆమె గొప్పదని. ఆమెలోనిబొన్నత్యమే నన్నింకా బ్రతకనిస్తోందని. ప్రపంచం నవ్వుతుంది- ఈ మాట వింటే ఒకరి బొన్నత్యం మరొకరికి బ్రతుకు తెలాగని ప్రపంచం నవ్వటానికే వుంది—సానుభూతి చూపేందుకు కాదు; జాలిపడేందుకు సహాయం చేసేందుకు కాదు కనకనే ప్రపంచం అంటే నాకు విరక్తి నాకే గాదు నాలాటివా ళ్లందరికీ విరక్తి నేమో!

నేను మొదట్లో పెళ్ళి ఎందుకు చేసుకున్నానో నాకే తెలీదు అర్థంగాని అమోదయం అప్పుడ్లో బ్రతుకు. మంచి చెడ్డల మధ్య మార్జిన్ బొత్తిగా కనుపించని రోజులు. పుట్టినప్పుడు నేనున్నాను గనక, ఏదో గుమాస్తాగిరీ చేసుకుంటే తను సుఖంగా బ్రతికేదట. అందుకనే ఆ కసిలో అనవసరంగా కూతుర్ని కొట్టేది. ఎంతకాలం సహిస్తాను, తండ్రిని పూనుకోలేకపోయాను ఆవిధస్తే నా కేం ఒక్క భారతి మిగిలి, నా కలలన్నీ విజయం చెయ్యటానికి ఒక్క భారతి చాలదూ! అక్కడే కవులు అలా, నాకూ ఎదింది. వాళ్ళ భార్యకోసం ఏమైనా త్యాగం చేయిస్తారో కాదు యితరత్రా దేనికోసమైనా భార్యని త్యాగంచేయా లంటాను నేను. అంతే నాబ్రతుకు అంతకన్నా ఏం దేవ్యేషం నాకు భార్యఅంటే ఆమెని బాగా ప్రేమించిన వాణ్ణేగా మొదట. ఎబ్బెట్టు భారతి పెద్దదై దానికి రోగం వచ్చిందగ్గరనుండేగా బర్తిస్థితులు ఏర్పాటు కొట్లాడింది.

"నాలోనంకూడ ఎక్కువగా నేవుంది. రోగిష్ఠి మారిదాన్ని పట్టుకుని అన్నిపనులు చేయించేవాణ్ణి. నాకోసంగాదు భారతికోసం చెయ్యకపోతే కొట్టేవాణ్ణి, తిట్టేవాణ్ణి, నానామాటలు అనేవాణ్ణి అదంతా పైకి ఓర్చుకున్నట్లు అవుపించేది. కాని లోలోపల కుమిలిపోతోందని నా కెలా తెలుస్తుంది. ఆ మనోవ్యాధి, దేహ అనారోగ్యం కలిసే దాన్ని పూర్తిగా క్రుంగదీసినవి. చివరకు క్షయతో చచ్చిపోయింది!"

"శివ....శివ" అన్నాను అతనిలోకి కోతంగా చూస్తే.

"క్షమించండి....చివరి దశలో తెలుసుకున్నాను. నేను భారతిని ఎంతగా ప్రేమించానో తనూ అంతగానే ప్రేమించేదని. అయితే, మనగవాళ్ళకు, సాధారణంగా ప్రేమ వుండదట. అందుకని నే చూస్తుండగా నా కూతుర్ని హింసిస్తేగాని నాకు దానిమీద ప్రేమ ఎక్కువ కాదని, తాను ఎలాగు చచిపోతానని తెలిసే నన్ను భారతికి ఎన్నటికీ దూరం కాకుండా చేయటంకోసం అన్ని చెబ్తలు. తిట్లు సహించానని చెప్పింది. నిజంగా నాకోసం, నాభారతి కోసం ప్రాణాన్ని త్యాగంచేసిన భార్యకోసం ఎంతగా ఏడ్చివుంటానో వూహించ గలరు. ఆమె ధర్మదేవత కాదంటారా? అనగళరా అనీ ఎవరైనా! రోజూ చెయ్యెత్తి దణ్ణం పెట్టేవాణ్ణి. ప్రపంచంమీద విరక్తి కనిపించడం సాగింది ఉద్యోగం, బ్రతుకు అన్నీ అనవసరం. ఏ నాడో గుమస్తాగిరికి రిజైన్ యిచ్చేవాణ్ణి కాని భారతి, ఆమెకోసం నా భార్య చనిపోయింది- చనిపోయిన భార్యకోసం, నేను భారతికోసం కాకపోయినా భార్య తృప్తికోసమైనా బ్రతకాలి. బ్రతకటం లేదు ముఖ్యంగా భారతిని బ్రతికించుకోవాలి కనకనే ఉద్యోగం చేశాను."

నాకు ఆప్పటికే చెమటలు పోసినయ్. ఈసారి బిగబట్టి వినడంవల్ల "సరే చెప్పండి" అన్నాను నీళ్ళెక్కి వెలిగించుకుని. ఆయన తన జేబులోంచి బీడీతీసి వెలిగించుకుని మళ్ళీ ప్రారంభించాడు.

"తరవాత అంతా మారిపోయింది. లోకం మారిపోయిం దనను కానీ నాలోని భావనాబలాలు తగ్గి మారిపోయింది మళ్ళీ పెళ్ళిచేసుకున్నాననుకున్నారా? లేదు. చావుకాలంవరకు చేసుకోలేదు. చేసుకోవాలని కూడా అనుకోలేదు. ఒంగోలులో ఉద్యోగం చేసేప్పుడు విచిత్రమైన సంఘటన జరిగింది నా కెంతో జ్ఞాపకం రాజమ్మ....

"రాజమ్మను గురించి ఏ చెప్పను? ఆమె అందమయిందీకాదు, తెలివిగలదీ కాదు. అయితే, అలాంటి రాజమ్మను ఎందుకు చేసుకున్నారంటారు. ఆవునా! అదే నాకూ ఆశ్చర్యం. మొదటి భార్య చిక్కిశల్యమవటం చచ్చిన దగ్గరనుండీ ఆడాళ్ళంటే అదో విధమైన జాలి కలిగిందినాకు. ఆడవాళ్ళంతా ధర్మమూర్తులే నన్న భావంవొచ్చిందినాలోకి రాజమ్మపరిస్థితులు ఎంతో ఆధ్వాన్నంగా వున్నప్పుడు ఆమెతో పరిచయం కలిగింది నాకు. నేనున్న యింట్లో రెండో భాగంలో సంసారం రాజమ్మది. ఆవిధ

(మిగతా 6 వ పేజీలో)

రూపవాణి

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి పరిశోధనల అవశ్యకత

—టెక్నీషియన్ మధుసిల్ సూచన

పారిశ్రామిక రంగం అభివృద్ధి, విస్తరణ మైన్లాసిక శాస్త్రవేత్తల పరిశోధనలపైనే ఆధారపడి వుంటుంది. అంటే పరిశ్రమ, పరిశోధన ఒకదాని సరసను ఒకటి కొనసాగుతూ వుంటాయని చెప్పడం అతిశయోక్తి కానేరదు మన దేశంలోని పారిశ్రామికులు, ప్రభుత్వం కూడా పరిశ్రమాభివృద్ధికి పరిశోధనావశ్యకతను గుర్తించి కృషి చేస్తున్నాయి

విదేశాలలో పారిశ్రామికులు కొత్త యంత్రాలను, విధానాలను కనిపెట్టడం నిమిత్తం స్కాలర్‌షిప్ లిచ్చి విస్తృత పరిశోధనలకు అవకాశమిస్తూ వుంటారు.

మనదేశంలో యీ పరిశోధనలు కొనసాగుతునే వున్నా, అవి చాలా తక్కువే అని చెప్పవచ్చు. 'స్క్రిప్టు గ్రాఫ్' డబ్బింగ్ విధానాన్ని నేను "పేటెంటు" చేయించడానికి యత్నించినపుడు దేశంలో మొత్తం మీద సాలీనా 2,000 దరఖాస్తులు మాత్రమే పారిశ్రామికులనుంచి తమ ఉత్పత్తులను "పేటెంటు"చేయించుకొనే సందర్భంలో పంపబడుతాయని తేటపడ్డది. ఫిలిం పరిశ్రమకు సంబంధించినది నాది ఒక్కటే దరఖాస్తు. ఈ రెండు వేల దరఖాస్తులలోను నూరింట 25 మాత్రమే మనదేశానికి సంబంధించినవి. మిగిలినవన్నీ విదేశ వాణిజ్య పారిశ్రామిక సంస్థలకు చెందినవి.

అమెరికాలో ఈ దరఖాస్తులు సాలుకు రెండు లక్షలను మించి వుంటాయని, బ్రిటన్‌లో ఒక లక్షకు తక్కువ కాకుండా వుంటాయని తెలుస్తున్నది. ఫిలిం నిర్మాణంలో ప్రపంచం మొత్తంమీద ద్వితీయ స్థానం పొందివున్న మన దేశంలో మనం అన్ని ఉపకరణాలకు విదేశాలపైనే ఆధారపడవలసి వుండడం శోచనీయం. పెక్కు కోట్ల రూపాయలు పరిశ్రమలో పెట్టుబడిగా గల మన దేశం ఈ సందర్భంలో విదేశాలపైనే పూర్తిగా ఆధారపడివుండడం ఎంతో విచారకరం.

అమెరికాలోని మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అకాడమీ వద్దతలో మన దేశంలో కూడా ఒక రీసెర్చి కౌన్సిలును ఏర్పాటు చేసుకొన్నప్పుడే ఫిలిం పరిశ్రమాభివృద్ధికి తగిన కృషి జరగగలదు. కొత్త విధానాలను అమలు జరపడ

మీ గుండెకు కష్టం కలగనీయవద్దు

అల్-డిప్ విజయమైన హృదయ స్పందనము

ఎగురు దిగురు నాడి, సొమ్మసిరిపోవుట,
బరువు, పాలిన ముఖము,
ఏదమచేయి నొప్పి, కీళ్లవాపు,
దడ, కాళ్ల చేతులు చల్లపడడం
ఇవి గుండెజబ్బు లక్షణాలు.

నవరత్న - కల్ప

భస్మములు, వైడూర్యములు, మరకత మాణిక్యములు మొదలైన నవరత్నముల సమ్మేళన ఔషధము తీసుకొని తిరిగి స్వస్థత కలిగి వుండండి.

కవిపెద్దినవాడు
కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య భాస్కరుడు

మిగిలిన వివరములకు :
Manager.
NAVRATNA KALPA PHARMACY.
Jullundur City, (India).
Grams: Navratna, — Phone: 401.

For a Square Deal — try Squarewords

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
(స్థాపితము : 1907)
హెడ్ ఆఫీసు : సాత్తుబీచ్ రోడ్డు, మద్రాసు-1
లోకల్ ఆఫీసులు
ఎస్ప్లనేడ్, సౌకారీ పేట, ఎగ్మూరు, చెట్‌పట్, తిరువళ్ళిక్కేణి, మౌంట్‌రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పురశవాకం, పెరియమెట్టు, రాయపురం, అడ్యార్‌పేట, తేనాంపేట ఆంధ్ర తాంబరం (సబర్బన్) దక్షిణఇండియా యందంతటనూ, బొంబాయి, న్యూఢిల్లీలోను బ్రాంచీలు, సబ్-ఆఫీసులు గలవు.
మూలధనము
అనుమతి పొందినది రు. 1,00,00,000
కుదావేసినది రు. 72,00,000
చెల్లించినది రు. 57,80,000
రిజర్వు & ఇతర ఫండ్సు రు. 78,00,000
డిపాజిట్లు(31-12-53 న) రు. 21.85 కోట్లు
అన్నిరకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.
ఎస్. గోపాల అయ్యర్,
No-1 కార్యదర్శి.

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, విక్కాట, విస్తర్పువు, శుక్లనష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20తు॥ డబ్బీ రు. 3-4-0. పోస్టేజి అ 15.
కె. సి. ఏ. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"
పేరిదేవి నెల్లూరుజిల్లా

సిం ధి యా
రంగూన్ / మద్రాస్
ఎస్. ఎస్. "జలదుర్గ"
పై స్టీమరు ప్యాసెంజరులతో రంగూనునుండి బయలుదేరి మద్రాసుకు 29-6-1954 తేది ఉ॥ 7 గం. వచ్చి చేరును.
బొర్ త్వే వద్ద చేరినవెంటనే ప్రయాణీకులు దిగుటకు ప్రారంభింతురు.
ఏజంట్లు:
కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు - 1.
టెలిఫోన్: 4972/3.

జండు
ఓవోయుటొలిన్
(ZANDU OVOUTOLIN)
స్త్రీల గర్భాశయ రోగములకు పరమ స్వదేశీ మందు. ఇది తుటుకుటలు నొప్పి, ఋతు స్రావము సరిగా లేకుండుట, అధికముగా నగుట, శ్వేత ప్రదరము, గర్భస్రావము, గర్భపాతము, గర్భాశయమునందు నొప్పి మున్నగు వాటిని పోగొట్టును.
ఇందు ఎలక్ట్రిస్, ఆశోక, బ్రహ్మీ, అసుస్టా, పైబర్నిం, శతావరి, లోధ్ర, గులాంచ, గ్లిజరిన్ అనునవి కలవు.
6 ఔన్సులు రు. 4-0-0
మందుల షాపులలో, జండు కంపెనీ ఏజంట్ల వద్దను దొరకును.
సోల్ ఏజంట్లు:
దావోదర్ అండ్ కో.,
113, సైనియప్ప నాయక్ స్ట్రీట్,
మద్రాసు - 3.
బ్రాంచి: 10/94, కెంప్బెల్ బజార్, విజయవాడ.
"ZANDU"

కొలంబో ప్రణాళిక సలహా సంఘం

అక్టోబర్‌లో సమావేశం

అట్టావా, జూన్ 24—కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశం అక్టోబర్ 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరగగలదని కెనడా విదేశాంగ మంత్రి పియర్సన్ నేడు ప్రకటించారు.

గత సంవత్సరం దూరప్రాచ్య ఆర్థిక పరిస్థితి కూడా సమీక్షింపబడగలదని ఇందులో వివరింపబడింది.

గోధుమ రవాణా నిర్బంధాల సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 25—బొంబాయి (బొంబాయి నగరం మినహా), మధ్యప్రదేశ్, మధ్యభారత్, రాజస్థాన్, భోపాల్, మైసూరుల మధ్య గోధుమను స్వేచ్ఛగా రవాణా చెయ్యడానికి లోగడ అనుమతిఇవ్వబడి వుంది. ఇప్పుడు సౌరాష్ట్ర, కచ్‌లను కూడా ఈ రవాణా నిర్బంధాలు లేని ఈ మండలంలో చేర్చడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

(4 వ పే జీతరువాయి)

భర్తకు అకస్మాత్తుగా గుండె జబ్బుచేసి చనిపోయారు. ఆమెకు నా అనేవాళ్ళు లేరు. ఒంటరిగా మిగిలిపోయింది. ఇక ముష్టెత్తుక బ్రతకడం తప్పదు. దరిద్రమన్నా అనుభవించవచ్చు గాని ముష్టెత్తడం నాకు యిష్టం లేదని చెప్పానుగా! ప్రక్కింటి రాజమ్మ ఒక్కగానొక్క కొడుకుతో ముష్టెత్తుకు బ్రతకడం ఎలా సహించేది. అందుకే ఆమెతోగల చిర పరిచయాన్ని పురస్కరించుకొని అన్నాను "మీరు చేయబోయేపని అంత సభ్యతగలది కాదేమో!" అని. "గత్యంతరం లేదు" అన్నది రాజమ్మ నా కళ్ళలోకి విచారంగా చూసి. ఆ చూపే యిద్దరినీ ఒకగూటికి చేర్చింది.

"రాజమ్మను ప్రేమించానా? లేదు ఆమె దరిద్రం, అధోగతి చూచి సహింపలేక జాలి పడినాను. ఆ గౌరవాన్ని ఆమె దక్కించుకుని వుండవలసింది. సరేమీ అలా చేయలేదు నన్ను తన అదుపులో పెట్టుకోగాంది. ఆమెను గౌరవంగా చూస్తున్నకొలదీ నన్ను అగౌరవంగా చూడటం ప్రారంభించింది.

అది అగౌరవం అని నేను భావించకపోగా ఆమె తత్వం అంతేనని సమర్థించుకున్నాను అంతగారాలం చివరకు ప్రమాదానికి దారి తీసింది.

మధ్యలో ఆపినాలోకి చూచాను. "ఏమి అంటండి" అన్నాను సమాధానంగా.

"ఏమీలేదు మీకొక్కసారి రాజమ్మను చూస్తారా? అయినా ఎందుకు చూడగూడదు గనుక. ఒక్కొక్కరి మనస్తితి ఎలాంటిదో మీకు తెలుస్తుంది. అనిశ్చితమనుకున్నంత వరకు లాక్కెళ్ళింపో తెలుసా? ఉద్యోగం చేయటం తలనొప్పి అయింది. హాయిగా ప్రశాంతంగా కాలం గడపడం ఎలాగ అని ఆలోచించాను. "నేను ఉద్యోగం చెయ్యను" అన్నాను రాజమ్మతో. "నన్ను చెయ్యమంటావా" అంది. నన్ను గౌరవంగా బలపరించి ఎంతకాలం అయింది? అందుకు నే నేమి బాధపడలేదనుకోండి. ఆస్థితి దాటిపోయి చాలా కాలమైంది. అన్నిటినహించేస్థితికివొచ్చాను పేదాంతపరంగా చెప్పమంటారా? వొద్దులెండి మీ కెందుకు వేదాంతం, కుశలాళ్ళకు.

"మీరు నమ్మరు! ఆమెనన్ను నానాహింసలు పెట్టేదంటే. జబ్బు పట్టుకుని పీకి గుద్దేది నిజంగా ఏడు పొచ్చేది. అది సరసం అనుకునేరు పొరపాటు నన్నా చింత విప్పులా కళ్ళుపెట్టుకుని జాగ్రత్తపడుతుంటే సరసంఏమిటి? అసహ్యం! చేసే ఉద్యోగం మానుకున్నాను. నానాటికి నా తిప్పలు అధికం చేయసాగాను

"మా భారతి యింటికి రావటం మానుకుంది. ఆ విధారం రాజమ్మలో ఏ మూలా కనిపించలేదు. నేను ఎంతగా తహ తహ పడ్డానో ఆ భగవంతుడికి తెలియాలి. లోపల్లోపల ఏడ్చాను భారతి కోసం. చివరకు తెలిసింది. ఎక్కడో స్నేహితుని దగ్గరవున్నదని రాజమ్మ నన్ను పెళ్ళి బాధలు తాను చూడలేక పోయిందట. తాను ఏమి చేయలేక యింటినుండి వొచ్చేసింది; స్నేహితుని దగ్గరకు వొచ్చింది స్నేహితు డేవిటి అంటే, అతన్నే చేసుకుంటుంది. అతన్ని ప్రేమించిందట. చదువుకునే రోజుల స్నేహం, ఇప్పుడు అతనిలో యిక్కడే వుందోంది.

"నా కు అంతకన్న యింకేం కావాలి! రాజమ్మ ఎన్ని బాధలు పడితే నా కేం అదిచస్తే నాకేం, బ్రతికితే నాకేం? నా భారతి సుఖపడితే అంతే చాలు.

"ఇక్కడ నువ్వేం చేస్తున్నావ్ అంటారు. మీరు అనక తప్పదు. పదిరోజు లైంది యింటి దగ్గర బయల్దేరి. రాజమ్మ ఎలాగో సంపాదించుకుంటుంది, వెనక అంతగా బాధపడటం లేదు యిప్పుడు. కనకనే ఉద్యోగం మానేశానును నేను. మొన్న రహస్యంగా వందరూపాయలు కాజేశాను అర్ధరాత్రి. ఇంకా చాలా డబ్బు వుంది రాజమ్మవద్ద. అది ఎలాగైనా బ్రతుకుతుంది. ఇక మళ్ళీ పోను. అది దక్కినా నేను దక్కినా దిగుల్లేదు. అందుకే మా అమ్మాయి దగ్గరకు వొచ్చాను. ఈ పార్కులో ఈ మూల హాయిగా కూర్చోగలుగుతున్నాను. మువ్వయి సంవత్సరాల జీవితంలో పొందని ఆనందం యిప్పుడు మీ కాలక్షేపంవల్ల పొందగలిగాను" అన్నాడు పెద్ద మనిషి ఉపన్యాసం ఆపి.

"హృదయంలోని బాధ ఎలాగైనా బయట పడితే అదే ఉపశమనం మనిషికి, అదే సంతోషం" అన్నాను, అతన్ని సమీపిస్తున్న కొలజీలో. వాలోని కుంటి కోళ్ళెందుకో భారతిని చూడాలనిపించింది. ఎలా అడగడం?

"మీ భారతి!" అన్నాను అర్థోక్తిలో.

"చూస్తారా.... వెడదాం రండి. ఈ ఇళ్ళోనేగా" అన్నాడు. తనతో నన్ను తీసుకెళ్లాడు. ఇప్పుడు రవయిరల సాయం సమావేశంలో మెంబర్లు నలుగురు కాదు, అయిదుగురు అయినా పార్కులో ఆ మూలవుండే రత్నాలు ఆత్మతంగానే వున్నట్లు....

"మంత్రివర్గంలో వుంటూనే కాంగ్రెసు సంస్థను బలపరచుకోవాలి"

స్వల్ప సమస్యలపై కాంగ్రెసు మంత్రులు రాజీనామా చేయాలనడం వివేకం కాదని శ్రీ సంజీవ రెడ్డిగారి అభిభాషణ

విజయవాడలో ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

విజయవాడ, జూన్ 26—

మంత్రి వర్గంలో వుంటూనే ప్రజలమధ్య కాంగ్రెసు సంస్థను బలపరుచుకోవాలేగాని స్వల్ప విషయాలపై కాంగ్రెసు మంత్రులు రాజీనామా చేయాలనడం వివేకమైన మాటకాదని నిన్న యిచ్చట ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఉప ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హెచ్చరించారు.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ఠ గత మూడేళ్లలో ఎన్నడూ లేనంత ఉచ్చస్థాయిని ఇప్పుడు అందుకొన్నదని కూడా ఆయన ఉద్ఘాటించారు.

మంత్రులలో శ్రీ ప్రకాశం, విశ్వనాథం, తిమ్మారెడ్డిగార్లు కాంగ్రెసులో చేరాలని సభకు అధ్యక్షత వహించిన శ్రీ గోపాలరెడ్డిగారు విజ్ఞప్తిచేయగా, శ్రీ ప్రకాశంగారిని పార్టీలకు అతీతులుగా వుండడమే మంచిదని శ్రీ సంజీవ రెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతను నిన్న ఇచ్చట జరిగిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఉపన్యసించిన సభ్యులందరు మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు పరచవలసిన ఆవశ్యకతను గురించి పొక్కి చెప్పారు.

అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం, ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథం, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగార్లు తిరిగి కాంగ్రెసులో చేరి సంస్థను పటిష్ఠం చేయాలని అభ్యర్థించారు

ప్రారంభంలో గత ఆరు మాసాల జమా ఖర్చులకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును, వచ్చే ఆరు మాసాలకు బడ్జెట్టును సభవారు ఆమోదించారు.

తర్వాత రాజకీయ మద్యనిషేధ సమస్యలను దర్శకు తీసుకునే ముందు శ్రీ అవుకు రామిరెడ్డి, శ్రీ అనుముల రామగోవిందరెడ్డి, గార్ల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. కంఠమనేని, శ్రీ ఆళ్వారి సత్యనారాయణరాజు (యం. పి), ఉపముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ యస్. వి. పి పట్టాభిరామారావు, ప్లానింగ్ మంత్రి శ్రీ డి సంజీవయ్య, రెవిన్యూమంత్రి శ్రీ కె. కోట్టిరెడ్డి, యూనియన్ మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ యం. తిరుమలరావు, సమష్టి మద్రాసు మాజీమంత్రులు డాక్టర్ యం. వి. కృష్ణారావు, శ్రీ వేమూరి కూర్మయ్యగార్లు, శ్రీ ఎ కాశీశ్వరరావు, జి. వార్వసారథి, దుగ్గిరాల నియోజకవర్గంనుంచి ఇటీవల అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నికైన శ్రీ మేరూరి నాగేశ్వరరావుగార్లు మున్నగు ప్రముఖులు సమావేశానికి హాజరైనారు.

అధ్యక్షులు శ్రీ పెనాడ గోపాలరెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ, గత జనవరి బాడీ సమావేశానికి ఈ సమావేశానికి మధ్యజరిగిన సంఘటనలను సమీక్షించారు. ఈ కాలంలో ఆంధ్రప్రభుత్వం ఎన్నో విషమపుస్థితులను జయప్రదంగా ఎదుర్కొని నిలబడగలిగినందుకు ఆయన సంతోషం ప్రకటించారు.

ప్రస్తుత ప్రభుత్వానికి స్థిరమైన విధానాలు లేవనే ఆరోపణలను శ్రీ గోపాలరెడ్డిగారు ఖండించారు. ప్రభుత్వ విధానాలలో అస్థిరత్వమనేది ఏమైనా వుంటే దానికి కారణం మంత్రివర్గ నిర్ణయాలలోని బలహీనతేనని, శాసన సభ నిర్ణయాలకు మంత్రివర్గం కట్టుబడి తమ నిర్ణయాలను కూడా మార్చుకొనడం మంత్రివర్గం వివేకానికి మాత్రమే నిదర్శనమని అన్నారు. ఇప్పటి మంత్రివర్గం పూర్తిగా కాంగ్రెసు మంత్రివర్గం కాదనే విషయం సభ్యులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు

త్వరలో జనరల్ ఎన్నికలు రానున్నందున శ్రీ ప్రకాశం, శ్రీ విశ్వనాథం, శ్రీ తిమ్మారెడ్డిగార్లు కాంగ్రెసులో చేరి, ఆ సంస్థద్వారా ఆంధ్ర దేశానికి సేవచేయడం ఎక్కువ బాగా వుంటుం దన్నారు.

మద్యనిషేధ సమస్యపై అసెంబ్లీ తీర్మానాన్ని గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావిస్తూ, ఈ విషయంలో కాంగ్రెసు పరిస్థితి స్పష్టంగా తెలిసినదేనని, మద్యనిషేధం రద్దులో కాంగ్రెసు ఎన్నటికీ భాగస్వామి కాజాలదనీ అన్నారు అయితే, అసెంబ్లీ తీర్మానం ఏమి కావాలనే విషయం తీవ్రంగా దర్శింపబడుతున్న సంగతి కూడా తమకు తెలుసునన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలును గురించి ప్రజలలో ఒక రకమైన నిరాశ వ్యాపించినదనీ, మధ్యాహ్నం యూనియన్ ఆర్థిక మంత్రిని తాము కలుసుకున్నపుడు ఈ విషయంలో ఆంధ్ర ప్రజల ఆందోళనను తప్పక తెలియ జేయగలమని అన్నారు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు సమస్య యింకా అపరిష్కృతంగా వుండిపోయిందనీ, ఈ సమస్య ఎంత త్వరితంగా పరిష్కారమైతే అంత మంచిదనీ చెప్పారు కనీసం వచ్చే ఆరు మాసాలలో ఈ సమస్య పరిష్కారం కావాలన్నారు. అలాగే పేదలకు ఇండ్లస్థలాల సమస్యకు సమస్య కూడా త్వరగా పరిష్కరింపబడా లన్నారు

దుగ్గిరాల బై-ఎలక్షన్‌ను గురించి మాట్లాడుతూ, ముస్లిలు, హరిజనులు, క్రిస్టియన్లు మరికొన్ని ఇతరకులాలవారు, వారి సంక్షేమ కాంగ్రెసును బలపరచినప్పటికీ కూడా కమ్యూనిస్టులకే అనుకూలంగా వుంటున్నారనే సంగతి ప్రతి కాంగ్రెసువాది గుర్తించాలని హెచ్చరించారు. కాంగ్రెసువాదులు హరిజనులలోను, తదితరులలోను సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవాలనీ, ఇంతవరకు సముచితమైన పద్ధతిలో వారి వర్జకు వెళ్ళి, కాంగ్రెసు చేసిన పనులను గురించి సభ్యులెత్తడం జరగలేదని తాము నమ్ముతున్నామనీ చెప్పారు దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో వివిధ పార్టీలకు లభించిన వోట్ల సంఖ్యలను బట్టి ఆత్మ విమర్శ చేసుకుంటూ, ఆంధ్రలో పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదించడానికి కాంగ్రెసు కృషి చేయాలన్నారు.

ఫ్రభుత్వ అధికారి కమిషన్‌కు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సమర్పించిన మెమొరాండం తయారు చేయడంలో శ్రీ కళా వెంకటరావుగారు చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయన ఆరోగ్యం త్వరలో కోలుకోగలదని శ్రీ గోపాలరెడ్డిగారు ఆశించారు

తర్వాత రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చను శ్రీ ఆళ్వారి సత్యనారాయణరాజుగారు ప్రారంభిస్తూ, కాంగ్రెసును ఒక రాజకీయ పార్టీగా నిర్మించే నిమిత్తం సుశిక్షితమైన వాలంటీర్ కార్యకర్తలకు వేతనాలు యిచ్చి ప్రచారానికి నియమించాలన్నారు ప్రజాస్వామిక శక్తులకు చెందిన వారందరు సమైక్యంగా వుండి అందరికీ ఉమ్మడి శత్రువులైన కమ్యూనిస్టులతో పోరాడాలని తమ అభిమతమన్నారు.

తర్వాత శ్రీయుతులు వి వెంకటరత్నం, రామచంద్రుడు (కైకలూరు) పి నరసింహప్పారావు, యం రంగారావు, టి. రామారావు గుప్త, వేముల కూర్మయ్య, శ్రీమతి రామనుబ్బమ్మగార్లు రాజకీయ పరిస్థితిని గురించి, ముఖ్యంగా మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు జరుపవలసిన ఆగత్యాన్ని గురించి ఉపన్యసించారు

ఏమంట శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షిస్తూ ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్రరాష్ట్రానికి ప్రారంభోత్సవం చేస్తూ మన మంత్రివర్గంపై కాంగ్రెసుదే పెత్తనమని ప్రధాని నెహ్రూ చెప్పారు. కాని ఈ పరిపాలనలో ప్రజలకు ఎవరికోగాని మేలు చేయలేమని హామీ యివ్వగలమనే విశ్వాసం కాంగ్రెసువారికి లేకుండా పోయింది. అనేక ఈ మంత్రివర్గంలో కాంగ్రెసేతరులు పలుకుబడే హెచ్చుగా వుందని నా విశ్వాసం. శ్రీ ప్రకాశంగారు కాంగ్రెసును భగ్నం చేయాలనే తన పాత నైజతను విడనాడలేదని నా అభిప్రాయం"

అంతకు శ్రీ ఆళ్వారి సత్యనారాయణరాజుగారు లేచి, మూడవరాష్ట్రం శ్రేయస్సుద్రష్ట్యాగాని, కాంగ్రెసు శ్రేయస్సుద్రష్ట్యాగాని ఇలాంటి వివాదగ్రస్త సమస్యలను గురించి సభలో ప్రస్తావించడం సముచితం కాదని అభ్యంతరం చెప్పారు.

శ్రీ తిరుమలరావుగారు ప్రసంగిస్తూ, శ్రీ సత్యనారాయణరాజుగారి అభిప్రాయంతో తాను కూడా ఏకీభవిస్తున్నాడనీ, పూర్తిగా కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడవలసిన ఆగత్యాన్ని గురించి సభ్యులెత్తుడమే తమ ఉద్దేశ్యమనీ అన్నారు.

మొత్తం నాలుగు గంటలకాలం సభ్యులు చర్చ జరిపారు. ఏమంట ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చర్చకు సమాధాన మిస్తూ ఇలా చెప్పారు:

"మంత్రివర్గంలోని కాంగ్రెసు సభ్యులు ఏ క్షణంలో కావాలంటే ఆ క్షణంలో రాజీనామా యిచ్చి బయటకు రావడానికి సిద్ధంగా వున్నారు. కాని అందుకు ఇంకా సమయం పరిపక్వం కాలేదు. ఆంధ్రరాష్ట్రంలో రాజకీయ పార్టీల పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకున్న పిమ్మటనే ప్రారంభంలోనే ప్రెసిడెంటు పరిపాలనను తప్పించే నిమిత్తం కాంగ్రెసు అధిష్ఠానవర్గం బాయకత్వాన్ని కాంగ్రెసేతర పార్టీ నాయకుల చేతులలో పెట్టింది. శ్రీ విశ్వనాథంగారు మినహా శ్రీ ప్రకాశం, తిమ్మారెడ్డిగార్లు యిద్దరు కాంగ్రెసు రెజిస్టర్డ్ పార్టీలో ఆస్పిరెంట్ సభ్యులుగా వున్నారు. మనం కావాలంటే శ్రీ తిమ్మారెడ్డిగారికి కాంగ్రెసులో చేరడానికి అభ్యంతరం ఏమీ లేదనే నా విశ్వాసం.

శ్రీ విశ్వనాథంగారిని కాంగ్రెసులోకి తేవడానికి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రయత్నించారు. కాని ఏ నిముగాని త్వరపడి చేయడం మాలో ఎవ్వరికీ సమ్మతం కాదు. ఇక శ్రీ ప్రకాశంగారు వున్నారు. ఆయనను కాంగ్రెసులో చేరమని కోరడంలో అర్థంలేదు. ఆయనను అన్ని పార్టీలకు అతీతంగా వుండడమే మంచిది. వీరందరిని కాంగ్రెసులోకి తెచ్చి నంతటికి అసెంబ్లీలో శక్తిమంతమైన మెజారిటీ వస్తేతప్ప లేదని మనం గ్రహించాలి. పదవులను కబళించడం అంటే పెద్దలుకుని వుండాలనే ఉద్దేశం మా కెంతమాత్రంలేదని స్పష్టంచేస్తున్నాను-ఇంతేకాక ఈ ఏడాదిలో సాధ్యమైనన్ని ఎక్కువసార్లు అసెంబ్లీని సమావేశపరిచాము, కనీసంలంలో గరిష్ఠ ప్రయోజనాన్ని సాధించగలిగాము. రాష్ట్రాన్ని కాంగ్రెసు ఏమి చేయమని ఆదేశిస్తే అది చేస్తున్నాము.

"ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధ సమస్యను గురించి కాంగ్రెసు వర్కింగ్ ఆ విధంగా తీర్మానించడానికి బాధ్యత నాదే. కాని రాజధాని, హైకోర్టు సమస్యలమీద మాత్రమే కాంగ్రెసు నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని చెప్పిన శాసన సభ్యులు ఈ సమస్యపై కూడా వోటింగు వచ్చేసరికి ఏదో మిషతో సభలో లేకుండా గైర్ హాజరైనారు. ఈ సభలో ఉపన్యాసాలనుబట్టి మంత్రివర్గం నుంచి తప్పుకోవలసివచ్చినప్పటికీ, అసెంబ్లీని రద్దుచేసి ప్రెసిడెంటు పరిపాలన ఏర్పాటు చేయవలసివచ్చినప్పటికీ కూడా మద్య నిషేధాన్ని కచ్చితంగా అమలు జరపాలని సభ్యులు కోరుతున్నట్టు స్పష్టమవుతున్నది.

"కాని బయట కాంగ్రెసు సంస్థను బలపరచకుండా ఈ సమయంలో కాంగ్రెసువారు మంత్రివర్గంనుంచి తప్పుకొనడం వాంఛనీయం కాదని నా అభిప్రాయం. స్వల్పసమస్యలపై కాంగ్రెసువారు రాజీనామా యివ్వడంకాని, మంత్రివర్గం నుంచి తోసివేయబడే పరిస్థితి రేపడంగాని వివేకమైన పనికాదు ముందుగా ప్రజలలో కాంగ్రెసును బలపరచండి గడచిన జనరల్ ఎన్నికల పిమ్మట ఈ మూడు సంవత్సరాల కాలంలోను కాంగ్రెస్ ప్రతిష్ఠ నేడు అత్యున్నత స్థాయిలో వున్నదనే సంగతి విస్మరించకండి ఆంధ్రలో కాంగ్రెస్ మంత్రివర్గం ప్రజలకు చేసిన అనేక మేళ్ళను వారికి తెలియచెప్పి సంస్థను బలపరచండి కమ్యూనిస్టులలోను, ఇతర రాజకీయ పార్టీలలోను ప్రస్తుతం ఏర్పడిన విభేదాలను సద్వినియోగం చేసుకొనండి ఆంధ్ర అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు 46 మంది వున్నారు కాని, వీళ్ళందరు మద్య నిషేధ సమస్యపై ఒకటిగా నిలబడక పోవడం లోపమేనియం. కొందరు సభ్యుల వైఖరి మరీ లోపభూయిగా వున్నది, ప్రధాన సిద్ధాంతాల విషయంలో కూడా వీళ్ళు కాంగ్రెసే మంత్రులతో ఏకీభవించలేక పోతున్నారు.

"మద్యనిషేధం రద్దు చేయబడితే రాష్ట్రంలో కాంగ్రెసు మరింత బలహీన మవుతుంది ప్రధాన విషయాలలో కాంగ్రెసును బలహీనపరిచే కార్యాలను కాంగ్రెసు మంత్రులు ఎన్నడు చేయరని నేను హామీ యిస్తున్నాను మద్యనిషేధాన్ని విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెసువాది తన ధర్మంగా భావించాలి.

"గీత పనివారి సత్యాగ్రహంవల్ల లాభం పొందేది ఆబ్కారీ కంట్రాక్టర్లేగాని గీత పనివారు మాత్రం కాదు. శ్రీ రామమనోహర్ లోహియా, శ్రీ జయప్రకాశ్ వంటి ప్రజా-సోషలిస్టు నాయకులు ఇతర రాష్ట్రాలలో మద్య నిషేధాన్ని పూర్తిగా బలపరుస్తున్నారు కాని కొందరు ఆంధ్ర ప్రజా-సోషలిస్టు నాయకులు మద్య నిషేధాన్ని వ్యతిరేకించడమే గాక గీత పనివారి సత్యాగ్రహాన్ని బలపరుస్తున్నారు.

"మంత్రివర్గంలో కాంగ్రెసువారు కొన్ని హద్దులకు లోబడి పనిచేయవలసిందనిమీరు గుర్తించాలి. ప్రదేశ్ కాంగ్రెసు ఎప్పుడు కోరితే అప్పుడు రాజీనామా యిచ్చి బయటకు రావడానికి మేము సిద్ధంగా వున్నాము. కాంగ్రెసు శాసన సభ్యులలో క్రమశిక్షణకూడా తక్కువగా వుండి పదేపదే కోరినప్పటికీ దుగ్గిరాల బై-ఎలక్షన్‌లో పని చేయడానికి చాలామంది శాసనసభ్యులు రానే రాలేదు. కాంగ్రెసు ప్రతిష్ఠ వుండరమా, పూడరమా అనే పరిస్థితిలోకూడా ఆ నియోజకవర్గంలో ప్రచారం చేయవలసిన ఆగత్యం కలదని పార్లమెంటు సభ్యులైన శ్రీ కొత్త రఘురామయ్యగారు భావించలేదు. కాంగ్రెసువాదులు సూచనలుచేయడానికి ముందు తమ బాధ్యతలను కూడా గుర్తించాలి మేము యింతవరకు సాధించినది మీకు సంతృప్తికరంగా లేకపోతే మా పదవులకు రాజీనామాయిచ్చి బయటకు రావాలని సభవారు తీర్మానించవచ్చు. మాజీ మంత్రుల హోదాలో బయటకు రావడానికి మేము సిద్ధంగా వున్నాము."

భూమిలేని పేదలకు ఇండ్లస్థల సంపదంలో ప్రభుత్వానికి కాంగ్రెసు కమిటీలు సహకరించాలని శ్రీ సంజీవరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు మంత్రులు రాజీనామా ఇవ్వాలనే సమస్యను, ఎన్నికలలో పోటీ చేయాలనే సమస్యను ముడిపెట్టరాదని శ్రీ ఎం. తిరుమలరావు, శ్రీ కాకాని వెంకటరత్నంగార్లు సంజీవరెడ్డిగారిని కోరారు కాంగ్రెసు విధానాలను అసెంబ్లీ బలపరచని పక్షంలో మంత్రులు రాజీనామాచేయవలసివుంటుంది నేవిషయాన్ని, సంస్థను పటిష్ఠంచేయడానికి, కాంగ్రెసు మంత్రులకు కాంగ్రెసు, కమిటీలకు మధ్య సంబంధాలు సుహృద్భావ పూరితంగా వుండాలనే విషయాన్ని గురించాలనికూడా వారు శ్రీ సంజీవరెడ్డిగారికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసం ముగిస్తూ రాష్ట్రంలో ప్రజల సమస్యలను త్వరితంగా పరిష్కరించడానికిగాను కాంగ్రెస్ వాదులందరు కాంగ్రెసు మంత్రులను పూర్తిగా బలపరచాలనీ, ముందు అసాధ్యమైన కోరికలు కోరి తర్వాత వాటిని నెరవేర్చలేదని మంత్రులను నిందించరాదని విజ్ఞప్తి చేశారు.

అంతటితో ఉదయం సమావేశం ముగింపబడింది మధ్యాహ్నం సమావేశంలో యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గార్లు ఉపన్యసిస్తారు.

విశాఖపట్నంలో డాక్టర్ యం. వి. కృష్ణారావుగారి అధ్యక్షతన జరిగిన చేనేత సహకార స్వర్ణోత్సవ సభ సందర్భపు ఫొటో

300 మంది రైల్వే పనివారి బైటాయింపు సమ్మె

సూపూరుపేటలో

గూడూరు, జూన్ 28—సూపూరుపేట రైలుస్టేషన్ పునర్నిర్మాణం, కొత్తలైను వేయడం తగ్గిరా పనులు చేస్తున్న ఇంజనీరింగ్ సిగ్నల్ శాఖలకు చెందిన కూలీలు సుమారు 300 మంది నేటిపునాయం 2½ గంటలసేపు బైటాయింపు సమ్మె చేశారు

అయిదుగురు కార్మికులను స్టేషన్ స్టేషనరీ టిక్కెట్లు చెకింగ్ ఉద్యోగులు అరెస్టు చేసినందుకు నిరసన తెలియ జెయ్యడమే సమ్మె ఉద్దేశం.

అయిదుగురు పనివారు తమ పరికరాలు తెచ్చుకునే నిమిత్తం ప్లాటుఫారంమీదికి వెళ్లారట. సరిగా అప్పుడే ప్లాటుఫారం మీదికి రైలు వచ్చింది.

పనివారు ప్రయాణీకులని పొరబడి టిక్కెట్టు యిమ్మని అడిగారు. తాము స్టేషన్‌లో పని చేస్తున్న కార్మికులమని వారంతచెప్పినా ఉద్యోగులు పినలేదు. వీరి తరపున ఎర్రనెంటువే ఇన్‌స్పెక్టర్, అసిస్టెంటు ఇంజనీర్ చెప్పినా ఉపయోగం లేకపోయింది. వివారణకు వర్కర్లను నెల్లూరుకు తీసుకువెళ్లవలసిందేనని టిక్కెట్టు చెకింగ్ ఉద్యోగులు పట్టుపట్టారు. అందుకు నిరసనగా పనివారు 300